


# వల్లీ!

మల్లాది వెంకటకృష్ణమూర్తి

''లంచవర్ ఇది సరిగ్గా రెండు గంటలకి రండి మీరు కూడా హాస్పిటల్ కేంటీన్‌కి వెళ్ళి టీ కాఫీ, లు త్రాగిరండి''

కళ్ళు పరీక్ష చేసే కాంపౌండర్ (నిజానికి డాక్టర్ చెయ్యాలి) బయట తమ కళ్ళు పరీక్ష చేయించుకోడానికి వేచివున్న నలుగురయిదుగురితో అని చేతిలో ప్లాస్టిక్ టిఫిన్, బాక్స్‌తో వెళ్ళి పోయాడు.

అలా కళ్ళుపరీక్ష చేయించుకోడానికి బయట వేచివున్న వాళ్ళలో శామ్యూల్ ఒకడు. ఆ గవర్నమెంట్ హాస్పిటల్‌కి ఒక ప్రభుత్వ కార్యాలయం శామ్యూల్‌ని పంపింది మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికట్‌ని ఆ గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి తీసుకు రమ్మని. ఆ సర్టిఫికెట్‌ని ప్రభుత్వ కార్యాలయంలో ఇస్తేనే కాని వుద్యోగం రాదు.

> **బయటకి వచ్చి దీర్ఘంగా వూపిరి పీల్చాడు శామ్యూల్. తన తెలివిని తన మనస్సులోనే అభినందించుకున్నాడు.**

శామ్యూల్ అన్ని మెడికల్ టెస్ట్‌లలో ఫిట్ అయాడు అంతదాకా శామ్యూల్‌కి తెలుసు తనకి కళ్ళు సరిగ కనబడవని. 'ఐసైట్' చాలా అధ్వాన్నంగా వుంది శామ్యూల్‌కి.

ఆ కాంపౌండర్‌కి పదో, పరకో లంచం ఇచ్చి కంటి చూపు సరిగానే ఉందని సర్టిఫికెట్ రాయించుకుందామనే ఉద్దేశంతో డబ్బుతో వచ్చాడు. కాని ఆ కాంపౌండర్‌కి తనవృత్తి మీద గౌరవం, సిన్సియారిటీ వున్నాయని వెల్లడయింది శామ్యూల్‌కి. లంచం తీసుకొని తప్పుడు సర్టిఫికెట్ ఇవ్వడు తనకి.

పరీక్షలో తనకంటి చూపు చాలా ఘోరంగా వుందన్న సంగతి విశదమయితే, ఆ సంగతి సర్టిఫికెట్‌లో వ్రాయబడితే తను వుద్యోగం వచ్చే అర్హత కోల్పోతాడు.

లంచ్ తర్వాత కాంపౌండర్ శామ్యూల్ కళ్ళలో ఏదోలోషన్ వేసి పిలిచేదాకా కళ్ళు మూసుకొని కూర్చోమని చెప్పాడు.

అరగంట తర్వాత శామ్యూల్ వంతు

వచ్చింది పరీక్ష చేసే ఆగదిలోకి నడిచి కుర్చీలో కుర్చున్నాడు. శామ్యూల్ కూర్చున్న కుర్చీకి ఆనుకొనివున్న గోడ మీద, సరిగ్గా శామ్యూల్ తల మీద వుంది కంటి చూపుని కొలవడానికి ఉపయోగించే చార్టు.

శామ్యూల్‌కి ఎదురుగా వున్న గోడకి నిలువెత్తు అద్దం తగిలించి వుంది. ఆ అద్దం లోంచి వెనకాల వున్న చార్టు కనబడుతోంది శామ్యూల్‌కి.

"ఆ చార్టులోని మొదటి వరసలోని అక్షరాలు చదవండి" అన్నాడు కాంపౌండరు.

చదివాడు శామ్యూల్.

"మిగితా వరసల్లోని అక్షరాలు కూడా చదవండి"

శామ్యూల్ అద్దంలోకి చూస్తూ చదివాడు అక్షరాలన్నీ అలుక్కు పోయినట్లుగా కనబడు తోంది చార్టు. అయినా చదివాడు చార్టునంతా

"వెరీ గుడ్ ఫర్ఫెక్ట్ ఐసైట్" అన్నాడు కాంపౌండర్ అభినందిస్తూన్నట్లుగా నవ్వి.

ఓకాగితం మీద ఏదో వ్రాసి, శామ్యూల్‌కి అందించి. ఆతర్వాత వ్యక్తిని పిలిచాడు.

బయటకి వచ్చి దీర్ఘంగా వూపిరి పీల్చాడు శామ్యూల్. తన తెలివిని తన మనస్సులోనే అభినందించుకున్నాడు.

జేబులోంచి ఓ కాగితాన్ని తీసాడు. ఆ కాగితంలో ఛార్టులోని అక్షరాలు వ్రాసి వున్నాయివరసగా. లంచ్ అవర్‌లో కాంపౌం డర్ టిఫిన్ తినడానికి వెళ్ళినప్పుడు, శామ్యూల్ ఆ చార్టులోని అక్షరాలని వ్రాసుకున్నాడా కాగితంలో.

తర్వాత కాంపౌండర్ తిరిగి వచ్చేదాకా ఆ ఇంగ్లీషు అక్షరాలని కంఠత చేస్తూ కూర్చున్నాడు.

అందుకే అద్దంలోంచి ఆఛార్టులోని నల్లటి అక్షరాలు అలుక్కు పోయినట్లు కనబడ్డా వాటిని యథా తథంగా చదివినట్లు నటించ గలిగాడు.

గర్వంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ గదివైపు నడిచాడు శామ్యూల్ ఓసారి జేబు లోని కళ్ళజోడుని తడుముకుని. *


# రేపు గురించి ఈ రోజే ఆలోచించండి
# చదవండి
## '1977 లో మీ భవిష్యత్తు తెలుసుకోండి'

అశ్విని మొదలు రేవతి దాకా గల 27 నక్షత్రాలకూ విడివిడిగా ప్రతి నక్షత్రానికి 1977 లో భవిష్యత్తు ఎలా వుంటుందో విపులంగా వ్రాయబడిన విశేష గ్రంథం.

1. కుజదోషమంటే ఏమిటో యీ పుస్తకంలో వివరించబడింది.
2. వధూవరుల జాతకాలను పరిశీలించి, గుణాలను లెక్కగట్టే పద్ధతి విశదంగా వ్రాయబడింది.
3. తెలుగు చాంద్రమాన సంవత్సరాలకు సరియైన ఇంగ్లీషు సంవత్సరాలు తెలుపబడ్డాయి.
4. ఆంధ్రదేశంలోని అన్ని తాలూకా పట్టణాలకూ సరియైన అక్షాంశ రేఖాంశలు యివ్వబడ్డాయి.

*ప్రతులకు, ఏజన్సీ వివరాలకు :*

**అస్ట్రొలాజికల్ రీసర్చి సెంటర్**

6-3-596/43, వెంకటరమణా కాలనీ, హైదరాబాదు-4.